www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 2 మార్చి 2025

5

పశ్చిమ గోదావరి

నేడు సిపిఎం జిల్లాస్థాయి విస్తృత సమావేశం

భీమవరం: సిపిఎం జిల్లా విస్తృత సమావేశం స్థానిక పాడీ అండ్ రైస్‌మర్చంట్స్ హాలులో ఆదివారం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం తొమ్మిది నెలలు కావొస్తున్నా నేటికీ ఎన్నికల హామీలను అమలు చేయలేకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్లో పేదలకు, కార్మికులకు ఉపయోగపడేవి ఏవీ లేదని విమర్శించారు. కార్పొరేట్లకు అనుకూలంగా బడ్జెట్ ప్రకటించి పేదరిక నిర్మూలన ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఉండి నియోజకవర్గంలో పేదల ఇళ్ల కూల్చివేతే అభివృద్ధి అనేలా ఎంఎల్ఎ వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో పెత్తందారులు, భూస్వాముల చేతుల్లో లక్షలాది ఎకరాలు ఆక్రమణల్లో ఉన్నాయని, తక్షణం వాటిని స్వాధీనపరుచుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా విస్తృత సమావేశం ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.

కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్..!

రేపు పట్టభద్రుల ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు
ఉదయం 8 గంటలకు సిఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ప్రారంభం
మొత్తం 28 టేబుల్స్‌పై ఎనిమిది రౌండ్లలో ఓట్ల లెక్కింపు
మొత్తం పోలైన ఓట్లు 2,18,902
ప్రతి రౌండ్‌కూ 28 వేల ఓట్లు లెక్కించే అవకాశం
ఓట్ల లెక్కింపులో మూడు షిఫ్టులుగా 700 మంది సిబ్బంది
తొలి ప్రాధాన్యతా ఓటులో తేలిపోతే 24 గంటల్లోనే ఫలితం
ఎలిమినేషన్‌కు వెళ్తే ఎక్కువ సమయం పట్టే అవకాశం

కౌంటింగ్ హాల్లో ఓట్ల లెక్కింపునకు సిద్ధం చేస్తున్న టేబుళ్లు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుంచి సిఆర్‌ఆర్ వట్లూరు ఇంజినీరింగ్ కాలేజీలో ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ జరిగిన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు చెందిన బ్యాలెట్ బాక్సులన్నీ సిఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలోని స్ట్రాంగ్‌రూముల్లో భద్రపర్చారు. కౌంటింగ్ రోజు ఉదయం ఏడు గంటలకు అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్‌రూములు తెరిచి బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ హాలులోకి చేర్చనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 3,14,984 మంది పట్టభద్రులు ఓటర్లుగా ఉండగా, రెండు జిల్లాల్లో 456 కేంద్రాల్లో 2,18,902 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ కొంచెం భిన్నంగా ఉంటుంది. ప్రాధాన్యతా అంకెల ఓట్లు ఆధారంగా ఓట్ల లెక్కింపు జరగనుంది. ముందుగా బ్యాలెట్‌లను కట్టలుగా కడతారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటల వరకూ కట్టలు కట్టే ప్రక్రియ సాగే అవకాశం ఉందని చెబుతున్నారు. సాయంత్రం నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. ఓట్ల లెక్కింపునకు మొత్తం 28 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నారు. టేబుల్‌కు వెయ్యి ఓట్లు చొప్పున ప్రతి రౌండ్‌లోనూ 28 వేల ఓట్లు వరకూ లెక్కించనున్నారు. మొత్తం ఎనిమిది రౌండ్లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాగనుంది. ఇంకా ముందుగా ఫలితం వెల్లడించేందుకు కౌంటింగ్ ప్రక్రియలో మార్పులు, చేర్పులు చేపట్టే అవకాశాలను అధికారులు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఓట్ల లెక్కింపు ఒక్క రోజులో పూర్తయ్యే అవకాశం లేకపోవడంతో షిఫ్టుల వారీగా పని చేసేందుకు మొత్తం 700 మంది కౌంటింగ్ సిబ్బందిని నియమించారు. టేబుల్‌కు ఒక్కరు చొప్పున అభ్యర్థులు ఏజెంట్లను నియమించుకోవాల్సి ఉంది. ఓట్ల లెక్కింపు రోజు భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

తొలి ప్రాధాన్యతా ఓటుతో ఫలితం రాకపోతే ఇలా..

ముందుగా పోలైన ఓట్లలో చెల్లుబాటు ఓట్లను పరిగణనలోకి తీసుకుంటారు. చెల్లుబాటు అయిన ఓట్లలో మొదటి ప్రాధాన్యతతో వేసిన ఓట్లు సగానికంటే ఒక్క ఓటు ఎక్కువ వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. మొత్తం 2,18,902 ఓట్లు పోలయ్యాయి. ఇందులో రెండు లక్షల ఓట్లు చెల్లుబాటు ఓట్లుగా పరిగణిస్తే విజేతగా ప్రకటించే అభ్యర్థికి లక్షా ఒక ఓటు రావాల్సి ఉంటుంది. మొదటి ప్రాధాన్యతా ఓట్లలో ఏ అభ్యర్థీ ఈ మార్క్‌ను చేరుకోకపోతే ఎలిమినేషన్ ప్రక్రియను ప్రారంభిస్తారు. గెలుపు కోటాకు సరిపడినన్ని ఓట్లు ఎవరికైతే వస్తాయో అప్పటి వరకూ మిగతా ప్రాధాన్యతా ఓట్లను లెక్కిస్తారు. ఈ విధంగా మొదటి ప్రాధాన్యత ఓటు తర్వాత రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించడం జరుగుతోంది. పోటీ చేసిన అభ్యర్థుల్లో అందరికన్నా మొదటి ప్రాధాన్యతా ఓట్లు తక్కువ వచ్చిన అభ్యర్థి నుంచి ఈ ఎలిమినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆరోహణ క్రమంలో అభ్యర్థుల మొదటి ప్రాధాన్యతా ఓట్ల జాబితాను తయారు చేస్తారు. ఇలా ప్రతి అభ్యర్థికీ రెండో ప్రాధాన్యతా ఓటు ఎవరికి వేశారనేది లెక్కించి ఆ ఓట్లను ఆయా అభ్యర్థులకు జమ చేస్తారు. ఇలా కింద నుంచి పై వరకూ ఇదే తరహాలో లెక్కించి ఈ ఓట్లను వారికి కలుపుతూ చివరి అభ్యర్థులను ఎలిమినేట్ చేస్తూ వెళతారు. ఒకవేళ ద్వితీయ ప్రాధాన్యతా ఓట్లలోనూ మెజార్టీ ఓట్ల మార్కుకు ఏఅభ్యర్థీ చేరుకోకపోతే తృతీయ ప్రాధాన్యతా ఓట్లను గణించి ఆ అభ్యర్థులకు జమ చేస్తారు. ఎలిమినేషన్ రౌండ్ జరిగితే మొదటి ప్రాధాన్యతా ఓటుతోపాటు ఇతర ప్రాధాన్యతా ఓట్లు సైతం చాలా కీలకంగా మారనున్నాయి. ఎలిమినేషన్ రౌండ్‌కు ఓట్ల లెక్కింపు వెళ్తే ఫలితం రావడానికి రెండు రోజులు వరకూ పట్టే అవకాశం ఉంది.

ఆకివీడులో పరీక్షా కేంద్రంలో విద్యార్థుల సందడి

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

జిల్లావ్యాప్తంగా 19,553 మంది విద్యార్థులు హాజరు
826 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - భీమవరం

జిల్లావ్యాప్తంగా శనివారం ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. జిల్లాలో 121 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన జనరల్ ఒకేషనల్, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 20,379 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 19,553 మంది హాజరయ్యారు. 826 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లావ్యాప్తంగా 96 శాతం హాజరు నమోదైంది. ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభించారు. ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రానికి అనుమతించబోమని అధికారులు స్పష్టమైన ఆదేశాలివ్వడంతో విద్యార్థులంతా అప్రమత్తమయ్యారు. విద్యార్థులు ఉదయమే 8 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. 8.45 గంటలకు పరీక్ష కేంద్రంలోకి విద్యార్థుల హాల్‌టికెట్లను పరిశీలించి అనుమతించారు. మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరిగింది. ప్రతి విద్యార్థీ పరీక్షలకు హాజరు కావాలని ముఖ్యోద్దేశంతో ఇంటర్ బోర్డు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టడంతో హాజరుతో సంబంధం లేకుండా ఫీజు చెల్లించిన ప్రతి విద్యార్థికీ హాల్ టికెట్లు జారీ చేశారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు ఎక్కువ మంది హాజరయ్యారు. 52 పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో నిఘా నడుమ పరీక్షలు జరిగాయి. సుమారు 900 మంది ఇన్విజిలేటర్లు పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేశారు. జిల్లావ్యాప్తంగా మొదటి రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు జరిగినట్లు డిఐఇఒ ఎ.నాగేశ్వరరావు తెలిపారు.

సాగునీరు అందించాలని ఆందోళన

ఎండిపోయిన వరి నాట్లతో ఆందోళన చేస్తున్న రైతులు, నేతలు

ప్రజాశక్తి - పోడూరు

సాగునీరు అందక రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారులు వెంటనే సాగునీరందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు డిమాండ్ చేశారు. పోడూరు మండలం గుమ్ములూరు తూర్పు కాలువ పరిధిలోని రావిగొప్పు, నాగులగుంట, రాయప్పనగర్‌లో సాగునీరు అందక నెర్రలు తీసిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. తక్షణం సాగునీరు అందించాలని నెర్రలు తీసిన పొలాల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తక్షణమే పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని, సమస్యను అధికారులు పరిశీలించాలని కోరుతూ ఇరిగేషన్ డిఇ, జెఇ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం రామాంజనేయులు మాట్లాడుతూ కనీసం పంటకు ఎరువులు వేసే పరిస్థితి లేదన్నారు. నక్కల కాలువ ఉధృతికి సార్వా పంట ముంపునకు గురవ్వగా, దాళ్వా పంట ఆలస్యంగా సాగు చేశారన్నారు. తక్షణమే సాగునీరు ఇవ్వకపోతే పంట ఎండిపోయేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సాగునీరు విడుదల చేయాలని, ఇంజిన్లు వేయకుండా చర్యలు తీసుకోవాలని, కిందనుండి వంతు కట్టాలని డిమాండ్ చేశారు. దీంతో ఇరిగేషన్ జెఇ అక్కడకు చేరుకుని రైతులతో మాట్లాడారు. వెంటనే పూర్తిస్థాయిలో సాగునీరిచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌలురైతులు శీలం నాగేశ్వరరావు, రాపాక వెంకటేశులు, గోగులమండ పిలిఫ్, కండెల్లి విఘ్నేశ్వరుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదారుల నుంచి ఫిర్యాదులొస్తే చర్యలు : కలెక్టర్

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

సిబ్బంది పింఛన్ల పంపిణీ లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి చేయాలని, దీనిపై ఏమైనా ఫిర్యాదులు వస్తే విచారించి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. తాడేపల్లిగూడెం మండలం నవాబుపాలెంలో శనివారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె స్వయంగా పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆరోగ్యం బాగుందా, ఇంటికి వచ్చి పెన్షన్ అందిస్తున్నారా, నెలకు ఎంత ఇస్తున్నారు, ఎవరైనా డబ్బులు అడుగుతున్నారా అని కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛను సొమ్ము సద్వినియోగం చేసుకుని ఖర్చులు పోను నెలనెలా కొంత మొత్తాన్ని పొదుపు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 25 రకాల పింఛన్లను 2,26,044 మంది లబ్ధిదారులకు రూ.96.61 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ కతీబ్ కౌసర్‌భానో, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, తహశీల్దార్ సునీల్‌కుమార్, ఎంపిడిఒ ఎం.విశ్వనాథం, సర్పంచి మద్దుకూరి గంగాభవాని, డిఆర్‌డిఎ ఎపిఒ టి.మురళీకృష్ణ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు నూరు శాతం పనులు చూపాలి

నవాబుపాలెం గ్రామంలో శనివారం ఉపాధి హామీ కూలీలతో చేపట్టిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పూడికతీత పనులను కలెక్టర్ నాగరాణి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో ఆమె మాట్లాడి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రోజులు పనులు వస్తున్నాయి, ఎన్ని రోజుల నుంచి ఈ ట్యాంక్ పనులు చేస్తున్నారు, నగదు అకౌంట్లో జమవుతుందా, పనికిరాని వారికి కూడా మస్తరు వేస్తున్నారా తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పని చేస్తున్న కొంతమంది వృద్ధులను గమనించిన కలెక్టర్ మీకు ఈరోజు పెన్షన్ సొమ్ము అందిందా అని అడగ్గా, పనికి వచ్చామని ఇంకా అందలేదని తెలియజేశారు. దీనిపై కలెక్టర్ వెంటనే ఎంపిడిఒను పిలిచి ఉపాధి కూలీలకు పని ప్రదేశంలోనే పెన్షన్లు వెంటనే అందజేయాలని ఆదేశించారు. శనివారం పనులకు హాజరైన మస్తర్‌ను కలెక్టర్ స్వయంగా పేరు పేరున పిలిచి హాజరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు పదివేల మందికి ఎన్‌ఆర్‌ఇజిఎస్ పనులను కల్పించామని, మరిన్ని పనులను గుర్తించి కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కాలువలు, డ్రెయిన్ల పూడికతీత పనులను పెద్దఎత్తున చేపడుతున్నామన్నారు. వంద రోజులు పనులు కల్పించటమే లక్ష్యంగా అధికారులు పనులను గుర్తించాలన్నారు. మస్తరులో అవకతవకలు జరిగితే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ఇప్పటికే ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుండి తొలగించామని తెలిపారు. కలెక్టర్ స్వయంగా పలుగు పట్టుకొని ఉపాధి కూలీలను ఉత్సాహపర్చారు. కార్యక్రమంలో డ్వామా పీడీ డాక్టర్ కెసిహెచ్.అప్పారావు, తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ కతీబ్ కౌసర్ భానో, ఎంపిడిఒ ఎం.విశ్వనాథం, సర్పంచి ఎం.గంగాభవాని, మండలాధ్యక్షులు అడపా ప్రసాద్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో అరకొర కేటాయింపులపై ఐద్వా నిరసన

నిరసన తెలుపుతున్న ఐద్వా నేతలు

ప్రజాశక్తి - పాలకొల్లు

రాష్ట్ర బడ్జెట్లో మహిళలకు కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగిందని ఐద్వా ఆధ్వర్యాన శనివారం నిరసన తెలిపారు. స్థానిక వీవర్స్ కాలనీలో చేపట్టిన ఈ నిరసననుద్దేశించి ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేతా పద్మజ, పి.పూర్ణ మాట్లాడుతూ పథకాలకు నిధుల్లో కోత విధించారన్నారు. డ్వాక్రా మహిళలను మోసగించారని, ఉచిత బస్సు ఊసే లేదని విమర్శించారు. బడ్జెట్‌లో మహిళలకు సంబంధించి కేటాయింపులు పెంచకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎస్.జయప్రభ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్.ఉదయ్‌కుమారి, బి.యశోద, జయ ప్రశాంతి, సుగుణ, తోకల లక్ష్మి, రోజామణి, ఎస్.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. దానికి ముందు సమతా మహిళా భవనంలో సదస్సు నిర్వహించారు.

ఢిల్లీ వర్క్‌షాప్‌కు మహదేవపట్నం సర్పంచి

నాగ వెంకటసుబ్బలక్ష్మి శ్రీనివాస్

ప్రజాశక్తి - ఉండి

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలో జరిగే వర్క్‌షాప్‌కు మండలంలోని మహాదేవపట్నం గ్రామ సర్పంచి వనిమా నాగ వెంకటసుబ్బలక్ష్మి శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎ కనుమూరి రఘురామ కృష్ణంరాజు సహకారంతో తమ గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేశానని తెలిపారు. గ్రామంలోని ప్రధాన సమస్యలైన తాగునీరు, మురుగు నీటిపారుదల, సీసీ రోడ్లు వంటి వాటిని అధిగమించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికీ స్వచ్ఛ జలాన్ని అందించడానికి మైక్రో ఫిల్టర్‌లను ఇప్పటికే ఏర్పాటు చేశామని, త్వరలోనే మైక్రో ఫిల్టర్ల ద్వారా స్వచ్ఛ జలాలను ప్రజలకు అందించామని చెప్పారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బలక్ష్మికి జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు, టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, ఉండి డిసి ఉపాధ్యక్షులు మంతెన సాయిలచ్చిరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, టిడిపి నేతలు కన్నెగంటి రూత్‌కళ, పేరిచర్ల బాలరాజు, గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ, కందుల బలరాం, కర్రి జయలక్ష్మి శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.

ఎంఎస్‌ఎంఇ సర్వేకు సహకరించాలి

జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

చిన్న, మధ్యతరహా పరిశ్రమల వ్యాపారులు ఎంఎస్‌ఎంఇ సర్వేకు సహకరించాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎంఎస్‌ఎంఇ సర్వే నిమిత్తం సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆయన శనివారం పట్టణంలోని ప్రకాశం చౌక్‌లోని లూథరన్ చర్చి సమీపంలో ఉన్న శ్రీ తరుణి బట్టల షాపును ఆకస్మికంగా సందర్శించారు. షాపు యజమానులతో మాట్లాడారు. ఎంఎస్‌ఎంఇ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమీపంలో కూల్‌డ్రింక్ షాపులను పరిశీలించారు. బట్టల షాపులు, గోల్డ్ షాపులు తదితర షాపుల వారు అందరూ ఎంఎస్‌ఎంఇ సర్వేకు పూర్తిగా సహకరించాలన్నారు. ఎపి ఎంఎస్‌ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో రాష్ట్ర పరిశ్రమల శాఖ నిర్వహించే సర్వే ఎంఎస్‌ఎంఇ సర్వే అండ్ సపోర్ట్ అనే ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించామన్నారు. చిన్న, మధ్యతరహా వ్యాపారులు ఎంఎస్‌ఎంఇ సర్వే వివరాలు నమోదు చేసేందుకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వచ్చినప్పుడు పూర్తిగా సహకరించాలని జెసి కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖాధికారి యు.మంగపతిరావు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, ఐపిఒ జె.శ్రీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

'పది'లో మంచి ఫలితాలు సాధించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం టౌన్

పదో తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పక్కా ప్రణాళికలు రూపొందించుకుని అమలు చేసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం స్థానిక ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని మాట్లాడారు. పది పరీక్షల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈనెల 17 నుండి ఏప్రియల్ 01 తేదీ వరకూ పదో తరగతి రెగ్యులర్ వారికి, 17 నుండి మార్చి 28 వరకు ఓపెన్ స్కూల్స్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 128 కేంద్రాల్లో 24,393 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఓపెన్ స్కూల్స్ నుంచి రెగ్యులరు, ప్రయివేటు మొత్తం 516 మంది విద్యార్థులకు గానూ 7 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం 135 కేంద్రాల్లో 24,909 విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా, వివాదాలకు తావు లేకుండా సమర్థ వంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి కేంద్రానికీ ఒక చీఫ్ సూపరింటెండెంట్‌ను, డిపార్ట్మెంటల్ అధికారిని నియమించాలని, 6 ఫ్లయింగు స్కాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, పరీక్షల నిర్వహణ అధికారి, సహాయ సంచాలకులు ఎన్.సత్యనారాయణ, డివైఇఒలు ఎం.రమేష్, ఎంవి.సత్యనారయణ, డిసిఇబి కార్యదర్శి జివి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పింఛను సొమ్మును సద్వినియోగం చేసుకోవాలి

జెసి రాహుల్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం భీమవరం పురపాలక సంఘం పరిధి 6వ వార్డు బొక్కావారిపేటలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జెసి స్వయంగా పాల్గొని 10 మంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులను పలు ప్రశ్నలను అడిగారు. పెన్షన్ సొమ్మును మీరు ఉపయోగించుకుంటున్నారా, లేక కుటుంబాలకు ఖర్చు చేస్తున్నారా అని ఆరా తీశారు. కొంతమంది లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ సొమ్ము తమకు ఎంతగానో భరోసా కల్పిస్తోందన్నారు. మా ఆరోగ్య సమస్యలను బట్టి కొంత సొమ్మును మందులకు వాడుకోగా మిగిలిన సొమ్ము ఖర్చులకు ఉపయోగించుకుంటున్నామని తెలిపారు. జెసి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల కోసం అందిస్తున్న సామాజిక పెన్షన్ సొమ్మును అందరూ మంచిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్.వెంకటేశ్వరరావు, వార్డు సెక్రటరీలు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యం.. అపహాస్యం..!

రాజ్యం గాడి తప్పి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుంది. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఇది ప్రస్ఫుటంగా కన్పించింది. ఇక రాష్ట్ర బడ్జెట్ ఉమ్మడి జిల్లావాసులను ఊరించి ఉసూరుమన్పించింది. కొల్లేరు అంశం అంతులేని కథలా సాగుతూనే ఉంది.

పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానానికి ఎన్నికలు హోరాహోరీగా సాగాయి. ఓటర్ల నమోదు నాటి నుంచే అధికారపక్షం ప్రత్యేక కేంద్రీకరణతో ఓట్ల చేర్పింపు చేపట్టింది. ఈ ప్రక్రియలో మంత్రులు, ఎంఎల్‌ఎలు సైతం నిమగ్నమవ్వడం, బూత్‌స్థాయి నేతలకు సైతం అధిష్టానం ఓటర్ల చేర్పింపుపై టార్గెట్లు పెట్టడం ఆనాడే చర్చనీయాంశమైంది. అయితే ఓటర్ల చేర్పింపులో అధికార పార్టీ దుందుడుకు వైఖరి, ఓటర్ల జాబితా రూపకల్పనలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వెరసి ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఇక ఎన్నికల షెడ్యూల్ వెలువడడం, నోటిఫికేషన్ జారీ అయ్యి నామినేషన్ల పర్వం ప్రారంభమైనా కోడ్ అమలులో అధికార యంత్రాంగం విఫలం కావడం అందరికీ తెలిసిందే. అదే స్థితి పోలింగ్ రోజు ఎక్కువగా కన్పించింది. తప్పుల తడకగా ఉన్న ఓటర్ల జాబితా అందరికీ పరీక్ష పెట్టింది. ఒకే పేరు, ఒకే ఫొటో, చిరునామాతో రెండు, మూడేసి ఓట్లు ఉండటం అవీ ఒకే వరుస క్రమంలో ఉండడం, దీనిపై అధికారులు నోరు మెదపకపోవడం గమనార్హం. ఇదే క్రమంలో ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ క్రమేపీ ఊపందుకుంది. తర్వాత ఎండ తీవ్రత నేపథ్యంలో ఇక ఓటింగ్ తగ్గుముఖం పడుతుందనుకున్న తరుణంలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఒకింత ఉద్రిక్తత, ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనికి ప్రధాన కారణం ఇటు పోలీసు, అటు పోలింగ్ అధికారుల నిర్లక్ష్యం, ఉదాశీన వైఖరే అనే విమర్శలు విన్పిస్తున్నాయి. పిడిఎఫ్ అభ్యర్థి తరపున నిబంధనలకు లోబడి పోలింగ్ కేంద్రానికి దూరంగానే ఓటర్ల స్లిప్‌లు అందిస్తున్న సిఐటియు నేత బి.సోమయ్యను ఏలూరు పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌లో నిర్బంధించారు. అదే ప్రాంతంలో టిడిపి శ్రేణులు నేరుగా పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం నిర్వహిస్తున్నా, సమీపంలోనే సొమ్ము పంచుతున్నా పట్టించుకున్న పరిస్థితి లేదు. ఇక ఓటరు స్లిప్‌తోపాటు ఎన్నికల సంఘం తెలిపిన ఫొటో గుర్తింపు కార్డుల్లో ఏదోకటి కచ్చితంగా ఒరిజినల్ తీసుకొచ్చి చూపితేనే ఓటు ఇస్తారు. అయితే పోలింగ్ అధికారులు చివరి గంటలో దానికి భిన్నంగా గుర్తింపుకార్డు జిరాక్స్ తీసుకొచ్చినా ఓటింగ్‌కు అనుమతివ్వడం, దానికి టిడిపి అభ్యర్థి ఏజెంట్ మినహా మిగిలిన వారు అభ్యంతరం తెలిపినా అధికారులు స్పందించకపోవడంతో దొంగ ఓట్లు పెద్దసంఖ్యలో పోలయ్యాయని తెలుస్తోంది. పోలింగ్ అధికారుల తీరు వల్ల ఘర్షణలు సైతం చోటుచేసుకున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇది మొత్తం పోలింగ్, ఎన్నికల ప్రక్రియకు, అధికారుల తీరుకు మాయని మచ్చగా మిగిలిందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. దీనిపై ఎన్నికల సంఘంతోపాటు జిల్లా అధికారులు కూడా ఒకసారి మననం చేసుకోకపోతే ప్రజాస్వామ్యాన్నే అపహాస్యం చేసినట్లవుతుంది.



ఇక రాష్ట్ర బడ్జెట్ ఊరించి ఉసూరుమన్పించింది. ప్రధానంగా పోలవరం నిర్వాసితులకు పరిహారం, ప్యాకేజీ అమలుకు నిధుల కేటాయింపు లేకపోవడం, డెల్టా ఆధునికీకరణకు సంబంధించి అత్తెసర కేటాయింపులే చూపడం, సాగునీటి ప్రాజెక్టులకు పరిమితంగానే నిధుల కేటాయింపు, ఇక గోదావరిపై నరసాపురం-సఖినేటిపల్లి, కోడేరు-అయోధ్యలంక నడుమ వంతెనల నిర్మాణం, ఫిషింగ్ హార్బర్ నిర్మాణం, వ్యవసాయాధారిత పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలపై ఎటువంటి స్పష్టతా బడ్జెట్‌లో కన్పించలేదు. దీంతో జిల్లావాసులు మరోసారి రాష్ట్ర బడ్జెట్‌పై పెదవి విరిచారు. సూపర్ సిక్స్‌కు సంబంధించి కదలిక ఉన్నట్లు పేర్కొన్నా కార్యాచరణ ఎప్పుడోననే విమర్శలు విన్పిస్తున్నాయి.

కొల్లేరులో చెరువుల ధ్వంసంతో మరోసారి చర్చనీయాంశమైంది. కోర్టు ఆదేశాలతో అధికారులు చెరువుల ధ్వంసం చేపట్టారు. ఎకో సెన్సిటివ్ జోన్‌పై సభలు నిర్వహించినప్పుడే సిపిఎం, ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. తాజాగా చెరువుల ధ్వంసంతో ఎంపీ, ఎంఎల్‌ఎలు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌తో సమావేశమయ్యారు. ఎప్పటిలానే మళ్లీ సమస్యలన్నీ అడిగి తెలుసుకున్నారు. అయితే త్వరలోనే మళ్లీ అధికారులతో సమావేశమవుదామని చెప్పడం తప్ప సిఎం నుంచి ఎటువంటి స్పష్టమైన హామీ దక్కలేదు. దీంతో కొల్లేరు వాసుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. ఏదేమైనా ప్రభుత్వ తీరు అపహాస్యం పాలయ్యేటట్లు ఉందనే వ్యాఖ్యానాలు విన్పిస్తున్నాయి.

- విఎస్ఎస్‌వి.ప్రసాద్

వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - కాళ్ల

వైద్య శిబిరాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కాళ్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సరాబు సునీల్ అన్నారు. ఈ నెల 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా దొడ్డనపూడిలో ఓపెన్ హౌస్, వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ వద్ద వైద్య ఆరోగ్య, పోలీసు శాఖ సంయుక్తంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్.శ్రీనివాసరావు మాట్లాడారు. శిబిరంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు ప్రారంభం

ప్రజాశక్తి - గణపవరం

ప్రభుత్వ ఆదేశాల మేరకు గణపవరంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలో శనివారం ఉదయం ఆరు గంటల నుంచి పనులు ప్రారంభించినట్లు గణపవరం ఎంపిడిఒ ఆర్.బేబి శ్రీలక్ష్మి, ఇఒపిఆర్‌డి పల్లి సత్యనారాయణ తెలిపారు. పారిశుధ్య కార్మికులను రెండు టీమ్‌లుగా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి ఇంటికీ వెళ్లి తడి, పొడి చెత్తపై స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గణపవరం సర్పంచి మూరా అలంకారం, కార్యదర్శి డిఎస్ఆర్.ప్రసాద్, మాజీ సచివాలయ కార్యదర్శి ఎ.బాపూజీ, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

శ్రీ సంఘమిత్రలో సైన్స్ ప్రదర్శన

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలోని వెలగలేరు శ్రీసంఘమిత్ర స్కూల్‌లో సైన్స్ డే సందర్భంగా శనివారం విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనల వినూత్న ప్రయోగాల నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. విద్యుత్‌శక్తి గాలి ద్వారా, నీటి ద్వారా, సౌరశక్తి ద్వారా ఉత్పత్తి చేయు విధానాల నమూనాలు తయారు చేశారు. సూర్య, చంద్ర గ్రహణాలు ఏర్పడు విధానం, చెత్త నుంచి శక్తిని తయారు చేయడం వంటి వాటిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎండి కె.సతీశ్వర్, సెక్రటరీ కరస్పాండెంట్ కాత్యాయనీవర్మ, ప్రిన్సిపల్ టిహెచ్.సుందరాచార్యులు, వైస్ ప్రిన్సిపల్ రోజారాణి, సైన్స్ ఉపాధ్యాయులు బి.నవీన్, గోపాలం, సోనియా, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

తణుకు : తణుకు శ్రీచైత్ర పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు ఐదు వందల మంది విద్యార్థులు, ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో 213 విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అభివృద్ధి పరచాలని సందేశం ఇస్తున్న వేషధారణలో చిన్నారులు వినూత్నమైన రీతిలో ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సుబ్బారావు మాట్లాడుతూ చిన్నారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ సుందరి బాయ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రదర్శనలను తిలకించారు. అనంతరం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎన్‌జిఒ ప్రెసిడెంట్, జోనల్ కోఆర్డినేటర్ రామారావు, కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.శ్రీదేవి, లెక్చరర్ ఇన్ స్టాటిస్టిక్స్ దీప్తి పాల్గొన్నారు.

వేధిస్తే ఫిర్యాదు చేయండి : డిఎస్‌పి

ప్రజాశక్తి - నరసాపురం

తల్లిదండ్రులను బాధ పెట్టొద్దని, ఎవరైనా ప్రేమ పేరుతో వేధించినా, అసభ్యంగా ప్రవర్తించినా పోలీసులకు ఫిర్యాదు చేయాలని డిఎస్‌పి జి.శ్రీవేద అన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా మహిళలకు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా శనివారం డిఎస్‌పి కార్యాలయంలో ఆమె విద్యార్థినులకు, మహిళలకు భద్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోవద్దని సూచించారు. ఏదైనా సమస్య వచ్చినా అత్యవసర సమయంలో 100, 112 నంబర్లకు సమాచారం అందించాలన్నారు.

ఆకివీడు: మహిళా దినోత్సవం సందర్భంగా ఆకివీడు పోలీసుల ఆధ్వర్యంలో మహిళలకు మహిళా రక్షణపై అవగాహన కల్పించారు. శనివారం స్థానిక విద్యా వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిఐ జగదీశ్వరరావు పోలీస్ వ్యవస్థపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినిలు అవసరమైనప్పుడు పోలీసుల సహకారం తీసుకునే విధానం, తమను తాము రక్షించుకునే విధానాలను వారికి వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ హనుమంతు నాగరాజు, కళాశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వి.వి.గిరిలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఆకివీడు

మండలంలోని తల సెమియా రోగుల కోసం ది హోప్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. దుంపగడప వి.వి.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఈ శిబిరంలో విద్యార్థులు రక్తదానం చేశారు. వారితోపాటు హోప్ సంస్థ సభ్యులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యారు. తల సెమియా రోగుల కోసం ప్రతి నెలా తాము ఈ రక్త సేకరణ కార్యక్రమం రక్తదాన శిబిరాల ద్వారా నిర్వహిస్తున్నామని సంస్థ సభ్యులు శివ, బెజవాడ నాగేంద్రకుమార్ తెలిపారు.

అమరులకు నివాళి

ప్రజాశక్తి - మొగల్తూరు

ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన నాయకులకు ఎంఆర్‌పిఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటం చేశారని సంఘం నర్సాపురం నియోజకవర్గ అధ్యక్షులు కారుమంచి అశోక్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పేరుపాలెం సెంటర్ ప్రాంతంలో పోరాటంలో అమరులైన నాయకులకు శనివారం ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు యర్రాగడ్డ రత్నరాజు, జిల్లా మహిళా అధ్యక్షులు సెల్లింగ్ ఝాన్సీ లక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

తణుకు రూరల్ : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు, మంద కృష్ణమాదిగ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు తణుకు పట్టణ పరిధిలో వీరభద్రపురంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా అమరులైన వారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు దూలపల్లి బ్రహ్మజీ, మల్లిపూడి సుధాకర్ బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

దుర్గా లక్ష్మణేశ్వరస్వామి హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - నరసాపురం

శ్రీ దుర్గా లక్ష్మణేశ్వర స్వామి దేవస్థానానికి మహాశివరాత్రి సందర్భంగా హుండీ ఆదాయం రూ.3,61,401 వచ్చినట్లు దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వర్దినీడి వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఆలయంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టారు.

'ప్రజాస్వామ్యంలో నియంతృత్వం ప్రమాదకరం'

ప్రజాశక్తి - పాలకొల్లు

ప్రపంచంలో చాలా చోట్ల చట్టబద్ధంగానే నియంతృత్వం కొనసాగుతోందని, ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదమని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఏడిద రాజేష్ అన్నారు. విద్య, చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో బుంగ లలితా మాధవరావు స్మారక నాటక పురస్కారం 2024 కార్యక్రమం స్థానిక లయన్స్ క్లబ్‌లో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ కార్యదర్శి పోలిశెట్టి శ్రీ అధ్యక్షత వహించారు. నాటక రంగం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని, ఆ ప్రయత్నాల్లోనే 30 సంవత్సరాల నుంచి శాంతారావు కృషి చేస్తున్నారని మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రాజేష్ అన్నారు. అవార్డు గ్రహీత కొసనం శాంతారావు మాట్లాడుతూ నాటకం జాగృత స్వప్నమని, పోరాట ఆయుధమని అన్నారు. నాటకంలో నటించినవారే మార్చేరు ఎవిఎస్ కాకుమాను నిజ జీవితంలో కూడా అటువంటి పాత్రను పోషించాలని, అప్పుడు మాత్రమే మనం ఆదర్శంగా నిలుస్తామని అన్నారు. అనంతరం పురస్కార ప్రదాత బుంగ జెస్సీ కే అవార్డు గ్రహీతకు బహుమతిని అందజేశారు. శ్రీ శ్రీ ఉత్తమ 2024 అవార్డును నాటక రంగానికి సంబంధించిన ప్రజానాట్యమండలి కళాకారులు నాటక రచయిత, దర్శకులు, శిక్షకులు కొసనం శాంతారావుకు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సమాఖ్య కార్యవర్గ సభ్యులు తోలేటి గాంధీ, జవ్వాది నాగేశ్వరరావు, మంచెం ఉమామహేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు.

జూనియర్ ఇంటర్ పరీక్షలు ప్రారంభం

పాలకొల్లులో పరీక్ష రాసేందు వెళ్తున్న విద్యార్థులు, వేచి ఉన్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి - గణపవరం

ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు స్థానిక జూనియర్ కాలేజీలో శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎగ్జామ్ చీఫ్ ఇన్‌ఛార్జి రఘు మాట్లాడుతూ తెలుగు, హిందీ, సంస్కృతం, జిఎఫ్‌జి (ఒకేషనల్) పరీక్షకు సంబంధించి 271 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 12 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్ర వద్ద తాగునీరు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఉండి : యండగండి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ ఎన్.రమాప్రియ తెలిపారు. తెలుగు పరీక్షకు గాను 243 మంది విద్యార్థులకు 240 మంది హాజరయ్యారని, ముగ్గురు గైర్హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

పెనుగొండ : పెనుగొండలో 3 కేంద్రాల్లో శనివారం జూనియర్ ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షకు వాసవి మహిళా కళాశాలలో 283 మందికి గాను 270 మంది విద్యార్థులు హాజరయ్యారు. విశ్వతేజ జూనియర్ కళాశాలలో 517 మందికి 500 మంది, ఎస్‌వికెపి జూనియర్ కళాశాలలో 146 మందికి 139 మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ జనరల్ ఫౌండేషన్ కోర్స్‌కు సంబంధించి 378 మందికి గాను 328 మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఆచంట : ఆచంట ఎంవిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తెలుగు పరీక్షకు 149 మందికి గాను 130 మంది హాజరు కాగా మరో 19 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్ ఎన్.శ్రీదేవి తెలిపారు.

ఆకివీడు : మండలంలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభమై మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలో మూడు పరీక్షా కేంద్రాల్లో 625 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొదటి రోజు తెలుగు పరీక్ష పేపర్ సులువుగా ఉండడంతో విద్యార్థులు ఆనందంగా పరీక్ష పూర్తి చేశారు.

పాలకొల్లు : పట్టణంలోని 8 కేంద్రాల్లో శనివారం ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొత్తం 2900 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగలేదు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. ఈ రోజు ఉదయం నుంచి ఎండ ప్రభావం ఎక్కువగా ఉంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.

ఆచంటలో పరీక్ష రాసి బయటకి వస్తున్న విద్యార్థులు

ఎస్ఎన్ఎం పీజీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

పాలకొల్లు : పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదటి సెమిస్టర్ ఫలితాలను శనివారం కళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఫిబ్రవరి చివరి వారంలో ఈ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించామని వివరించారు. మొదటి సెమిస్టర్‌లో మొత్తం 3 గ్రూపులకు 80 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ టి.కృష్ణ, ఎగ్జామ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'బడ్జెట్‌లో కౌలు రైతులను విస్మరించిన ప్రభుత్వం'

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజలకు ఆహార ధాన్యాలు పండిస్తున్న కౌలు రైతులను పూర్తిగా విస్మరించిందని ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీ విమర్శించింది. ఈ మేరకు శనివారం కౌలురైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో వ్యవసాయం కౌలు రైతులే చేస్తున్నారన్నారు. వారి రక్షణ సంక్షేమం కోసం ప్రత్యేక కేటాయింపులేవీ చేయకుండా వ్యవసాయంలో వృద్ధి సాధించడం అంటే చెట్టు ఏమైపోయినా పర్వాలేదని దాని కాయలను మాత్రం అమ్ముకుంటామని చెప్పినట్లు ఉందని విమర్శించారు. కొత్త కౌలు చట్టాన్ని ఎప్పుడు అమలు చేస్తారో స్పష్టంగా చెప్పలేదని తెలిపారు. కౌలు రైతులకు ప్రత్యేకంగా బ్యాంకు రుణాల కేటాయింపు లేదని తెలిపారు. పంటల బీమాకు కేవలం రూ.1,023 కోట్లు కేటాయించిన ప్రభుత్వం పంట నష్టం, విపత్తుల నిధి వంటివి పట్టించుకోలేదని పేర్కొన్నారు. జిల్లాలో 21 మేజర్ డ్రెయిన్లు, 59 మధ్య డ్రెయిన్లు, 579 చిన్న డ్రెయిన్లు ఉన్నాయని తెలిపారు. కాలువల ఆధునికీకరణ పనులకు జిల్లా అధికారులు సుమారు రూ.50 కోట్ల వరకూ ప్రతిపాదనలు పంపారని, అయితే బడ్జెట్లో డెల్టా ఆధునికీకరణకు కేవలం రూ.11 కోట్లు కేటాయించారని తెలిపారు. తక్షణం కాలువల ఆధునికీకరణకు రూ.వంద కోట్లు, కౌలురైతుల పంట రుణాలకు రూ.500 కోట్లు కేటాయించాలని, కౌలు రైతుల కొత్తచట్టం వెంటనే అమలు చేయాలని, కౌలురైతుకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాలని కోరారు.

స్త్రీ సమానత్వమే ప్రగతికి మూలం

ప్రజాశక్తి - తణుకు

సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలమని సిడిపిఒ ప్రమోదిని అన్నారు. శనివారం బేటీ బచావో బేటీ పడావో, అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు తణుకు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమోదిని మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు ఎన్నో విజయాలు సాధిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకివీడు : బేటీ బచావో బేటీ పడావోలో భాగంగా ఈ నెల ఒకటో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకూ నిర్వహించే మహిళా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలికలను చైతన్య పరిచే కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ మేరకు శనివారం మండలంలోని అయి భీమవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులతో ప్రదర్శన, సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్ రామలక్ష్మి, లక్ష్మీ, ఆయాలు పాల్గొన్నారు.

మొగల్తూరు : విద్యార్థినులు బాలికల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిస్ సూపర్‌వైజర్లు పి.విజయకుమారి, కె.శ్రీదేవి, బి.విజయలక్ష్మి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 1వ తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహనా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. శనివారం మొగల్తూరులోని పెనుమత్స రంగరాజ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు బాలికల హక్కులు సమానత్వం సాధికారత తదితర వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో సైకిల్ ప్రదర్శన చేశారు. ఆయా కార్యక్రమాల్లో పాఠశాల, ఐసిడిఎస్ సిబ్బంది ఉన్నారు.

భీమవరం టౌన్: విద్యార్థి దశ నుండే గుడ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ భీమవరం ప్రాజెక్టు అధికారి కె.లక్ష్మీకాంతం విద్యార్థులకు సూచించారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఝాన్సీ లక్ష్మీబాయి హైస్కూల్ వద్ద శనివారం విద్యార్థులతో కలిపి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతం మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక అకృత్యాలను అరికట్టాలన్నారు. ముఖ్యంగా కిశోర బాలికలు విద్యలో రాణించడమే కాకుండా, చుట్టూ జరిగే పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ రక్షణ కల్పించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కె.సరళ, డి.అనిల్‌కుమార్, పి.కనకమాలక్ష్మి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదిత్యలో కంప్యూటర్ ఇంటర్నల్ ఫెస్ట్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

డిజిటల్ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమని ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.దొరబాబు అన్నారు. స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో స్పార్క్ ఇట్ కంప్యూటర్ ఈవెంట్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ దొరబాబు హాజరై మాట్లాడారు. విద్యార్థులు టెక్నాలజీపై పట్టు సాధించి, సమాజానికి ఉపయోగపడే విధంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ లక్ష్మీసరోజ మాట్లాడారు. అనంతరం దొరబాబును కళాశాల యాజమాన్యం సత్కరించింది. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సేవల వల్లే ఉద్యోగులకు గుర్తింపు

ఎలక్ట్రికల్ డిఇ మధుకుమార్

పెనుమంట్ర: ప్రభుత్వ ఉద్యోగులు తమ సర్వీసులో ప్రజలకు అందించే సేవల వల్లే గుర్తింపు ఉంటుందని విద్యుత్ శాఖ నరసాపురం డివిజన్ డిఇ కె.మధుకుమార్ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని మార్టేరు ఎస్‌విజి ఫంక్షన్ హాల్‌లో జరిగిన స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్లో ఎల్‌ఐగా పనిచేసిన గూడూరి వెంకట కృష్ణ కుటుంబరావు ఉద్యోగ విరమణ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎఇ జి.నాగరాజు అధ్యక్షత వహించారు. అనంతరం కుటుంబరావు దంపతులను జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ ఆలపాటి రఘునాథ బాబు, ఎఇ డి.రామకృష్ణ, విశ్రాంత ట్రాన్స్‌కో ఎఇ పాలా భాస్కర రావు, సిబ్బంది సత్కరించారు.

IN THE HONOURABLE COURT OF ADDITIONAL FAMILY JUDGE AT VISAKHAPATNAM
O.P. 1549/2023

Between:
Sri Miriyala Sai Krishna ...Petitioner

And:
Smt. Miriyala Naga Venkata Sai Saranya ...Respondent

NOTICE

To, **The Respondent:**
Smt. Miriyala Naga Venkata Sai Saranya,
W/o. M. Sai Krishna,
D/o. Manda Subhramanyam,
R/o D.No.5-135,
Gandhi Bomma Centre,
Tadikalapudi Village,
Kamavarapu
Kota Mandal, Eluru District.

Please take notice that the above O.P.1549/2023 filed by the petitioner against the respondent for restitution of conjugal rights and the matter stands posted to **21-03-2025** for your appearance. You are here by required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **21-03-2025** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
S.VASU, Advocate,
Visakhapatnam.
Cell: 9989154100.

పాస్‌పోర్ట్ పోయినది

గొట్టుముక్కల సింధు భార్గవి, భర్త: ఈశ్వర కృష్ణరాజు, డోర్ నెం. 1-67, ఏక్సిస్ బ్యాంక్ వద్ద, పూలపల్లి, పాలకొల్లు మండలం, ప॥గో॥జిల్లా, ఎ.పి. ప్రజలకు తెలియజేయునది ఏమనగా,

నేను ది. 14-3-2016 లో వైజాగ్ పాస్‌పోర్ట్ ఆఫీసులో **N7196024** పాస్‌పోర్ట్ పొందియున్నాను. ది. 09-4-2024 న నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ తీసుకొని మా ఇంటి నుంచి పూలపల్లి జెరాక్స్ సెంటర్‌కు నడిచి వెళుతుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ దారిలో పడిపోయింది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన నా పై అడ్రస్ కు అందజేయగలరు.

నా సెల్ నెం. **99496 94747**

పాస్‌పోర్ట్ పోయినది

గొట్టుముక్కల సింధు భార్గవి, భర్త: ఈశ్వర కృష్ణరాజు, డోర్ నెం. 1-67, ఏక్సిస్ బ్యాంక్ వద్ద, పూలపల్లి, పాలకొల్లు మండలం, ప॥గో॥జిల్లా, ఎ.పి. ప్రజలకు తెలియజేయునది ఏమనగా,

మా మైనర్ కుమార్తె, విద్యార్థి అయిన, గొట్టుముక్కల లక్ష్మి సహస్ర ది. 14-3-2016 లో వైజాగ్ పాస్‌పోర్ట్ ఆఫీసులో **N7196431** పాస్‌పోర్ట్ పొంది ఉంది. ది. 09-4-2024 న తన ఒరిజినల్ పాస్‌పోర్ట్ తీసుకొని మా ఇంటి నుంచి పూలపల్లి జెరాక్స్ సెంటర్‌కు నడిచి వెళుతుండగా తన ఒరిజినల్ పాస్‌పోర్ట్ దారిలో పడిపోయింది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన నా పై అడ్రస్ కు అందజేయగలరు.

నా సెల్ నెం. **99496 94747**

ప్రకటన
మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
E.A.No. 216/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016

Between:
పోతాబత్తుల శ్రీను, S/o. మీరయ్య, శివకోడుపాలెం, రాజోలు మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

నోటీసు
పై గ్రంధంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

M. Venkata Rama Reddy
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

ప్రకటన
మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
E.A.No. 218/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016

Between:
పుచ్చకాయల పుష్పరేణుక, W/o. రఘుబాబు, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

నోటీసు
పై గ్రంధంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

M. Venkata Rama Reddy
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

ప్రకటన
మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
E.A.No. 220/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016

Between:
వాటాల దుర్గరాజు, S/o. యోగంధరరాజు, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

నోటీసు
పై గ్రంధంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

M. Venkata Rama Reddy
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

ప్రకటన
మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
E.A.No. 232/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016

Between:
వాటాల అనూరాధ, W/o. నిరంజనరావు, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

నోటీసు
పై గ్రంధంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

M. Venkata Rama Reddy
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

ప్రకటన
మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
E.A.No. 230/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016

Between:
1) వి. నరేంద్ర శ్రీనివాస్‌రెడ్డి, S/o. శ్రీరామరెడ్డి, డోర్ నెం: 4-11-4/5, కొండలమ్మ పుంత ఏరియా, తణుకు, ప॥గో॥జిల్లా.
2) వి. విజయ భాస్కరరెడ్డి, S/o. అమ్మిరెడ్డి, వెంగలేరు ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

నోటీసు
పై గ్రంధంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

M. Venkata Rama Reddy
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

ప్రకటన
మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
E.A.No. 219/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016

Between:
తిరుమాని లక్ష్మీనారాయణ, S/o. పోతురాజు, పల్లిపాలెం, పెద్దలంక, కలిదిండి ప॥గో॥జిల్లా. ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

నోటీసు
పై గ్రంధంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

M. Venkata Rama Reddy
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

ప్రకటన
మహారాజశ్రీ నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు వారి సముఖమునకు
E.A.No. 217/2024 in E.P.No. 17/2023 in O.S.No. 79/2016

Between:
పుచ్చకాయల రఘుబాబు, S/o. వసంతరావు, పుచ్చకాయలవారివీధి, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...క్లైమ్ పిటీషనర్
Vs
1) విస్సా వెంకటేష్ ...D.Hr./Respondent/Auction Purchaser
2) గుత్తుల నాగమణి, భర్త: ఏడుకొండల విశ్వేశ్వరరావు డో. నెం: 1-123/1, మొగల్తూరు, ప॥గో॥జిల్లా. ...J.Dr./Respondent.

నోటీసు
పై గ్రంధంలో 2వ రెస్పాండెంట్/జె.డి.ఆర్ కి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినన్నూ, అమలు జరగనందున, కోర్టు వారు ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా/మీకు తెలియజేయునది ఏమనగా.
ది. 20-03-2025 వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు పైన పేర్కొన్న కోర్టులో హాజరై పై గ్రంధములో మీకు ఉన్న అభ్యంతరములు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు నిర్ణయం తీసుకొనగలరు.
కోర్టు వారి ఆదేశం మేరకు ఈ ప్రకటన ద్వారా వాయిదా తేదీ మీకు తెలియజేయుటమైనది.

M. Venkata Rama Reddy
Narsapuram Advocate, Palakol
Dt: 27-02-25 Cell: 94401 10677

వేలం ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు - నూజివీడు
ఇ.పి.నెం. 29/2014
యల్.ఏ.ఓ.పి.నెం. 84/2004

బిట్వీన్ :
పెనుగొండ బేబి సరోజిని ...డి.హెచ్.ఆర్/క్లైమెంట్
మరియు
ది.రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, నూజివీడు ...జె.డి.ఆర్

ఈ దిగువ షెడ్యూలు దాఖలా చరాస్థి పై తెలిపిన జె.డి.ఆర్ యొక్క సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో వుండి పై తెలిపిన జె.డి.ఆర్ గారి కార్యాలయములో ఈ డిక్రీ క్రింద జప్తు, చార్జీ కాబడి వేలం కావలసియున్న చరాస్థి వివరం.

చెక్క టేబుల్స్ - 10 - రూ. 3,000-00
ఇనుప కుర్చీలు - 30 - రూ. 3,000-00
యస్.టైప్ కుర్చీలు - 20 - రూ. 3,000-00
ఇనుప బీరువా - 5 - రూ. 7,500-00
సీలింగ్ ఫ్యాన్లు - 10 - రూ. 10,000-00
కంప్యూటర్స్ - 2 - రూ. 20,000-00
మొత్తం: రూ. 46,500-00

డిహెచ్ఆర్ విలువ రూ. 46,500/-
అమీనా విలువ రూ. 40,000/-

పైన తెలిపిన ఆస్తిని శ్రీ కోర్టువారు ది. **19-03-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** బహిరంగ వేలం వేయుదురు. కావున కావలసిన వారు పాడుకొనవచ్చును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

తదుపరి వాయిదా : 26-03-2025వ తేదీన

మన్నం రమేష్
నూజివీడు డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
ది.01-3-2025 నూజివీడు
సెల్ నెం: 94402 57636

విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

ప్రజాశక్తి - వీరవాసరం

వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా ట్రాన్స్‌కో అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు ఎఇ అప్పారావు శనివారం తెలిపారు. ఈ మేరకు వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న విద్యుత్ ఏర్పాటు పనులను ఆయన పర్యవేక్షించారు. ఏటా వేసవిలో విద్యుత్ వినియోగం పెరగడంతో అధిక లోడు కారణంగా తరచూ సరఫరాలో అంతరాయం కలగడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయనున్నారు.

రూ.50 లక్షలతో ప్రతిపాదనలు

మండలంలోని కొణితివాడ, వీరవాసరం, నేలపోగుల, మత్స్యపురి, బాపిపల్లి, దూసనపూడి తదితర గ్రామాల్లో లోవోల్టేజీ సమస్యను అధిగమించడంతోపాటు సరఫరాలో అంతరాయం కలగకుండా ఎక్కువ సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసేందుకు రూ.50 లక్షలతో ప్రతిపాదనలు పంపారు. అలాగే వీరవాసరం, మత్స్యపురి, రాయకుదురు, పంజావేమవరం, కొణితివాడ, నవుడూరు గ్రామాల్లో బలహీనంగా ఉన్న విద్యుత్తు తీగలను మార్పు చేయనున్నారు. భీమవరం 132 కెవి విద్యుత్తు కేంద్రం నుంచి వీరవాసరం ఉప విద్యుత్తు కేంద్రానికి 33 కెవి లైను ద్వారా విద్యుత్తు సరఫరా అవుతుంది. ఇక్కడ నుంచే కొణితివాడ ఉప కేంద్రానికి విద్యుత్తు సరఫరా చేస్తుంటారు. వేసవిలో అధిక లోడు, వర్షాకాలంలో విద్యుత్ లైను వెంబడి చెట్లు, చెట్ల కొమ్మలు విరిగి పడడంతో పలు మార్లు మండలంలోని వీరవాసరం, కొణితివాడ విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని 20 గ్రామాలకు సరఫరా నిలిచిపోతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు చొరవతో భీమవరం 132 కెవి విద్యుత్తు కేంద్రం నుంచి కొణితివాడ ఉప విద్యుత్తు కేంద్రానికి 33 కెవి విద్యుత్తు లైను ఏర్పాటు చేసేందుకు రూ.3.50 కోట్లు నిధులు మంజూరు చేయించారు. మరో వారం పది రోజుల్లో ఈ పనులు ప్రారంభించనున్నామని వీరవాసరం ట్రాన్స్‌కో ఎఇ ఆర్ఒ అప్పారావు తెలిపారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, కొమ్మూరు
టెండరు ప్రకటన తేది.01-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, కొమ్మూరు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 06-03-2025వ తేదీ ఉదయం 11.00 లకు కొమ్మూరు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 2.00 లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	పారిశుద్ధ్యం-ప్రజారోగ్యం నిర్వహణ	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	మంచినీటి సరఫరా నిర్వహణ	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
3	వీధి దీపాల నిర్వహణ	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- **ఒరుగు గోపాలకృష్ణ**
గ్రామపంచాయితీ కార్యదర్శి, కొమ్మూరు, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- **కోసూరి ఏసు**
సర్పంచ్, కొమ్మూరు గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.